క్లుప్తంగా

దొడర్నా సర్పంచ్ మృతి


షానూర్‌బీ(ఫైల్)

కుభీర్: మండలంలోని దొడర్నా సర్పంచ్ షేక్ షానూర్‌బీ (80) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మరణించారు. ఈమెకు నలుగురు కుమారులు. సర్పంచ్ మృతికి పలువురు సంతాపం తెలిపారు. అంత్యక్రియల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ఖానాపూర్: మండలంలోని సుర్జాపూర్ ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రూ.ఐదు వేల విలువైన స్టడీ మెటీరియల్ అందించారు. కార్యక్రమంలో మస్కాపూర్‌కు చెందిన ట్రస్ట్ నిర్వాహకులు ఉప్పు సాయిరాం, నాయకులు వెంకటరాజు, హరీశ్, శివ, మహిపాల్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి


హాజరైన పంచాయతీ కార్యదర్శులు

తానూరు: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి గ్రామస్తులకు క్లోరినేషన్ నీటిని అందించాలన్నారు. హరితహారంలో భాగంగా నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఎంపీవో మోహన్‌సింగ్, ఈజీఎస్ ఏపీవో గంగాధర్, కార్యదర్శులు ఉన్నారు.

బీజేపీ నేతల సంబరాలు

భైంసాటౌన్: ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ అధిక సీట్లు సాధించడంపై పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట గురువారం రాత్రి ఆ పార్టీ జిల్లా నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. జిల్లా అధ్యక్షురాలు రమాదేవికి పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్టణాధ్యక్షుడు మల్లేశ్వర్, శ్రీనివాస్, బాలాజీ పటేల్, నాగనాథ్, సంపత్‌పటేల్ ఉన్నారు.

రైతులకు అవగాహన

ముథోల్: మండలకేంద్రంలోని వ్యవసాయ పరిశోధన స్థానంలో శుక్రవారం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ నర్సయ్య రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. పత్తి కట్టెను భూమిలో కలియ దున్నడం వల్ల వచ్చే లాభాలను వివరించారు. దీంతో ఎరువుల వినియోగం తగ్గడంతోపాటు మచి సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కార్తీక్, విజయ్, ఏవో భాస్కర్, ఏఈవో ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న వేడుకలు

కుంటాల: మండలంలోని అందాకూర్‌లో మహాలక్ష్మి, ముత్యాలమ్మ, బద్దిపోచమ్మ, ఆరెల్లి మైసమ్మ, అడెల్లి పోచమ్మ ఐదు చేతుల పోచమ్మ, పోతరాజుల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం సదాశివ్ పంతులు ఆధ్వర్యంలో గణపతి, గౌరి పూజ, స్వస్తి పుణ్యవచనం, స్థాపితా దేవతా పూజ, ధాన్య, ఫల, సయ్యాదివాసం, చండీ హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

భూమిపూజ

సారంగాపూర్: మండలంలోని రవీంద్రనగర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు శుక్రవారం సర్పంచ్ నందిని దిలీప్ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోహన్, పంచాయతీ కార్యదర్శి హర్షవర్ధన్, రాంచందర్, నాగయ్య, ఫణీందర్, శ్రావణ్, నరేశ్ ఉన్నారు.

ప్రభుత్వమే ఎరువులు పంపిణీ చేయాలి

ముథోల్: గ్రామాల్లోని రైతులకు ప్రభుత్వమే ఎరువులు పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైనీ మురళీ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామాల్లో యూరియా కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేటు వ్యాపారులు యూరియాను బస్తాకు రూ.300 నుంచి 330 వరకు అమ్ముకుంటూ లాభాలు పొందుతున్నారని అన్నారు. రైతులకు ఇబ్బందులు కల్గకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

సమస్యలుంటే ధైర్యంగా చెప్పాలి

భైంసారూరల్: ఒత్తిడి, ఇతర సమస్యలుంటే విద్యార్థులు ధైర్యంగా కుటుంబసభ్యులకు లేకుంటే ఉపాధ్యాయులకు చెప్పాలని ఏఎస్సై మారుతి అన్నారు. శుక్రవారం మండలంలోని దేగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆత్మహత్యల నివారణపై అవగాహన కల్పించారు. ఏఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు చిన్న విషయాలకు అతిగా ఆలోచించకుండా తోటివారితో స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు వినోద్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నిరుపయోగంగా సోలార్‌లైట్లు

- రెండు పల్లెల్లో ఏర్పాటు చేసిన నాబార్డు అధికారులు
- రెండేళ్లుగా పనిచేయని వైనం
- అస్తవ్యస్తంగా నిర్వహణ
- పలుచోట్ల బ్యాటరీలు మాయం
- పట్టించుకోని అధికారులు


హిప్నెల్లితండాలో నిరుపయోగంగా సోలార్ లైట్

తానూరు: నాబార్డు ఆధ్వర్యంలో మండలంలోని హిప్నెల్లి, హిప్నెల్లితండాలో ఏర్పాటు చేసిన సోలార్ లైట్లు పని చేయడం లేదు. ఈ రెండు గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో రూ.నాలుగు లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన సోలార్‌లైట్లు నిరుపయోగంగా మారాయి. విద్యుత్ లేని సమయంలో పని చేయాల్సిన ఈ దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో కొన్నిచోట్ల సోలార్ ప్యానెళ్లు, బ్యాటరీలు ఎత్తుకెళ్లారు. ఉన్నవి కూడా పని చేయడం లేదు.

ఆరేళ్ల కిందట రూ.నాలుగు లక్షలు కేటాయింపు

నాబార్డు అధికారులు ఆరేళ్ల కిందట హిప్నెల్లి, హిప్నెల్లితండాను ఎంపిక చేసి ప్రధాన కూడళ్లు అయిన బస్టాండ్, పాఠశాలల వద్ద స్తంభం బిగించి సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. రూ.ఆరు లక్షలతో హిప్నెల్లిలో నాలుగు సోలార్ లైట్లు, హెప్నిల్లితండాలో ఏడు సోలార్ ప్లేట్లు బిగించగా కొంతకాలం వరకు బాగానే పనిచేశాయి. కాని గత రెండేళ్లుగా ఇవి పనిచేయడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. కొన్నిచోట్ల ఏర్పాటు చేసిన సోలార్ ప్లేట్, బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు.

అధికారుల పర్యవేక్షణ కరువు..

గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సోలార్ లైటింగ్ నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ కరువు అవడంతో నిరుపయోగంగా మారాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. పలు చోట్ల సోలార్ బ్యాటరీలు, ప్లేట్లను ఎత్తుకెళ్లడంతో లైటింగ్ సిస్టం పూర్తిగా మూలన పడింది. విద్యుత్ సరఫరా లేని సమయంలో వెలుగులు లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు మరమ్మతులు చేయించి సోలార్ లైట్లను వినియోగంలోకి తేవాలని రెండు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



గ్రామంలో ఆరేళ్ల కిందట నాబార్డు అధికారులు సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. నిర్వహణ సరిగా లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. రాత్రి భయాందోళనకు గురవుతున్నాం. అధికారులు స్పందించి లైట్లకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించాలి.

– కైలాస్, హిప్నెల్లితండా

పట్టించుకోవడం లేదు



నాబార్డు ఆధ్వర్యంలో రూ.లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన సోలార్‌లైట్లు ప్రస్తుతం పనిచేయడం లేదు. అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. కొన్నిచోట్ల సోలార్ బ్యాటరీలను దొంగలు ఎత్తుకెళ్లారు. అధికారులు స్పందించి సోలార్‌లైట్లు వెలిగేలా చేయాలి.

– ప్రకాశ్, హిప్నెల్లితండా

అటెన్షన్ ప్లీజ్.. గుంతలు పూడ్చివేయరూ..



భైంసారూరల్: మండలంలోని దేగాం-ఇలేగాం గ్రామాల మధ్య ఉన్న భైంసా ప్రధాన రోడ్డు గుంతలమయంగా తయారైంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: ఉదయ్‌కుమార్, పీఆర్ ఏఈ, ఫోన్: 7207474442

వంటగ్యాస్ ధరలు తగ్గించాలి

- మండల కేంద్రాల్లో బీఆర్‌ఎస్ నాయకుల నిరసన
- పలుచోట్ల వంటావార్పు


వంటావార్పులో పాల్గొన్న ఎమ్మెల్యే రేఖానాయక్


లోకేశ్వరంలోని భగత్‌సింగ్ చౌరస్తా వద్ద..


లక్ష్మణచాందలో నిరసన

ఖానాపూర్: కేంద్రప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. శుక్రవారం ఖానాపూర్‌లోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కట్టెలపొయ్యిపై వంటావార్పు చేపట్టారు. అంకం రాజేందర్, పుప్పాల శంకర్, రాజగంగన్న, వెంకాగౌడ్, రాము నాయక్, ఖలీల్, గంగాధర్, వాల్‌సింగ్, ప్రదీప్, శంకర్, సంతోష్, శోభన్, మనోజ్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: పార్టీ అధిష్టానం పిలుపు మేరకు వంటగ్యాస్ ధరలు తగ్గించాలని మండల కేంద్రంలోని భగత్‌సింగ్ చౌరస్తా వద్ద బీఆర్‌ఎస్ నాయకులు నిరసన తెలిపారు. జెడ్పీ మాజీ చైర్మన్ శ్యాంసుందర్, వైస్ ఎంపీపీ నారాయణ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, ఎంపీటీసీ దత్తురాం, సర్పంచ్‌లు శేఖర్ రెడ్డి, వెంకట్‌రావు, ఎల్లన్న, నాయకులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపెన్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సర్పంచ్ రాంరెడ్డి, ఉపసర్పంచ్ సాయేందర్, జెడ్పీటీసీ చిన్న రామయ్య, కొండ్ర రమేశ్, గంగారెడ్డి, గంగారాం, మహేందర్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు నిరసన చేపట్టి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ మండల కన్వీనర్ మాధవరావు, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కుంటాల: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రోడ్డుపై బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ కలీంకు వినతిపత్రం అందించారు. మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి, జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, సింగిల్‌విండో చైర్మన్ గజ్జారాం, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేష్, సర్పంచ్‌లు సమత, మల్లేశ్, ఆనందరావుపటేల్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: పెంచిన సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ లక్ష్మణచాందలో బీఆర్‌ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్, బీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేశ్, జెడ్పీటీసీ రాజేశ్వర్, మండలాధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, రమేశ్, నారాయణ, సీరాజ్, సురేశ్, ప్రభాకర్, గంగారాం, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మామడ: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్‌ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ధర్నా నిర్వహించి తహసీల్దార్ ఆరిఫాకు వినతిపత్రం అందించారు. మండల ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ గౌడ్, లింగారెడ్డి, హన్మాగౌడ్, రాందాస్ పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల నిరసన..

ఖానాపూర్: వంటగ్యాస్ ధరలను తగ్గించాలనే డిమాండ్‌తో సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు శుక్రవారం పట్టణంలోని మార్కెట్‌యార్డు చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. వారు మాట్లాడుతూ ఖానాపూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లను అనర్హులకు కేటాయించి పేదలకు అన్యాయం చేశారన్నారు. సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు భూక్య రమేశ్, పిట్టల భూమేశ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కడెం: వంటగ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు భూక్య రమేశ్ డిమాండ్ చేశారు. సిలిండర్ గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా శుక్రవారం మండలంలోని చిన్నక్యాంపులో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో కోటయ్య, బూదయ్య, లక్ష్మణ్, భీమన్న, లచ్చన్న, తదితరులు ఉన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

ఖానాపూర్: మండలంలోని రాజురా గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ చిన్నం లావణ్య భూమిపూజ చేశారు. కార్యక్రమంలో రవి, రాజు తదితరులు ఉన్నారు.

నిర్మల్‌రూరల్: మండలంలోని కొండాపూర్ గ్రామంలో రూ.25లక్షలతో నిర్మించే సీసీరోడ్లను ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఎంపీడీవో సాయిరాం, సర్పంచ్ గంగాధర్ ఉన్నారు.

కుంటాల: మండలంలోని అంబకంటిలో రూ.ఐదు లక్షలతో డ్రెయినేజీ, రూ.రెండు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ ప్రదీప్‌కుమార్ ప్రారంభించారు. జెడ్పీటీసీ గంగామణి బుచ్చన్న, ఎంపీటీసీ సుధాకర్, ఉపసర్పంచ్ రమేశ్, వెంగళరావు, దత్తాత్రి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

కడెం: మండల కేంద్రంలోని కల్వరి ఆశీర్వాద ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో నిరుపేదలకు బియ్యం పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు సతీశ్‌రెడ్డి, రహీం, సత్యంచారి, రాజన్న ఉన్నారు.

కన్కపూర్‌లో పలకలు..

లోకేశ్వరం: మండలంలోని కన్కపూర్ గ్రామానికి చెందిన అనిత–గణేశ్ దంపతులు తమ కూతురు అనుదీప్తి పుట్టినరోజు సందర్భంగా స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలోని 29 మంది చిన్నారులకు పలకలు అందించారు. అంగన్‌వాడీ టీచర్ ప్రభ, ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌కుమార్ ఉన్నారు.

చెక్కు అందజేత

లోకేశ్వరం: మండలంలోని ధర్మోర గ్రామానికి చెందిన ఇంద్రకు రూ.11వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. శుక్రవారం పంచాయతీ ఆవరణలో వైస్ ఎంపీపీ నారాయణ్‌రెడ్డి.. బాధితురాలికి చెక్కు అందించారు. బీఆర్‌ఎస్ నాయకులు భోజారెడ్డి, అనిల్ పటేల్, సాహేందర్, ప్రకాశ్, దేవాగౌడ్ ఉన్నారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	20
వంకాయ	50
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	70
క్యారెట్	80
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	100
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	20

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : సార్
నారాయణ: బలగం

పాఠశాలల్లో రాగిజావ పంపిణీ


సారంగాపూర్‌లో పంపిణీ చేస్తున్న నాయకులు

కుంటాల: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారు సమకూర్చిన రాగిజావ ప్యాకెట్లను ఎంఈవో ముత్యం.. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు అందించారు. పెంచికల్‌పాడ్, మెదన్‌పూర్, విట్టాపూర్ పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ అందించారు. హెచ్‌ఎంలు ఎల్లన్న, నరేశ్‌కుమార్, భీమన్న, సీఆర్పీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని దేగాం, ఇలేగాం, చింతల్‌బోరితోపాటు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. విద్యార్థులు పోషకాహారానికి దూరం కావద్దనే ఉద్దేశంతో సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో రాగిజావ పంపిణీ చేశారు. దేగాం, ఇలేగాం, చింతల్‌బోరి ప్రధానోపాధ్యాయులు వినోద్, రాజేశ్వర్, నంగి కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ పద్మ రాగిజావ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులకు దీంతో మంచి పోషకాలు అందుతాయన్నారు. ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

'శ్యాంనాయక్‌పై విచారణ చేయాలి'


మాట్లాడుతున్న బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి బన్సీలాల్

ఖానాపూర్: భోరజ్ చెక్‌పోస్టు వద్ద అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ భర్త శ్యాంనాయక్‌పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి బన్సీలాల్ రాథోడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని విశ్రాంతిభవనంలో విలేకరులతో మాట్లాడారు. సంబంధితశాఖ అధికారులే ఎంవీఐపై సీఎంకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. భర్త అక్రమాలతోపాటు అనుచరులు చేస్తున్న ఇసుక దందాకు, డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీలో అవినీతికి బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో పేదలకు ఇస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ మాట్లాడుతూ పట్టణంలో కోట్లాది రుపాయలతో జరుగుతున్న రోడ్డు వైడింగ్ పనుల్లో నాణ్యత, అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్నారు. సమావేశంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు కుక్కారికారి రాజేశ్, నియోజకవర్గ మహిళ కన్వీనర్ దాసరి హారతి తదితరులు ఉన్నారు.

'అధికారుల కనుసన్నల్లోనే ఇసుక దందా'

ఖానాపూర్: ఇసుక అక్రమ రవాణా సంబంధిత అధికారుల కనుసన్నల్లోనే నడుస్తోందని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో వాగులు, గోదావరి ప్రాంతం, అటవీప్రాంతంలో అక్రమంగా ఇసుక దందా చేస్తూ అధికారులు, నాయకులు రూ.కోట్లు సంపాదిస్తున్నారని పేర్కొన్నారు. సర్పంచ్‌ల ప్రోద్బలంతో పట్టపగలే పొక్లెయినల్లతో తవ్వుతూ లారీల్లో తరలిస్తున్నా మామూళ్ల మత్తులో అధికారులు అటువైపు చూడటం లేదని విమర్శించారు. చర్యలు తీసుకోకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో భూక్య సురేందర్, సరస్వతి, గణేశ్ తదితరులు ఉన్నారు.

నేడు కల్యాణం

భైంసాటౌన్: పట్టణంలోని మహాలక్ష్మి జువెల్లరి మార్కెట్ శ్రీ లక్ష్మీవేంకటేశ్వర ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం శాంతిపాఠం, మూల మంత్రహరణం, నిత్య పూర్ణాహుతి, సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ఉదయం 10 గంటలకు శ్రీదేవి–భూదేవి సహిత ఎదుర్కోలు సన్నాహకం, 11 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. అనంతరం అన్నదానం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నేటి నుంచి లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

లోకేశ్వరం: మండలంలోని బాగాపూర్ గ్రామంలోని శ్రీలక్ష్మీ నారాయణ స్వామి వార్షికోత్సవం ఈనెల నాలుగో తేదీ నుంచి ఆరో తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం శాంతిపఠం, దేవతఆజ్ఞ మహాసంకల్పం, గణపతి గౌరిపూజ, స్వస్తి పుణ్యహవచనం, ధ్వజారోహణం, గోపూజ, యాగశాల ప్రవేశం, 5న శాంతి పఠం, స్థాపిత దేవతా పూజ, సూక్తిహావనంలు, చండీహోమం, హారతి, నివేదన, 6న శాంతి పఠం, హోమం, జయాదులు, పూర్ణాహుతి, అన్నప్రసాదం, ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. మండలంలోని భక్తులు బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరారు.

కంటివెలుగు శిబిరాలు ప్రారంభం


శిబిరం ప్రారంభిస్తున్న రామేశ్వర్‌రెడ్డి

లోకేశ్వరం: 18 ఏళ్లు నిండినవారంతా కంటి పరీక్షలు చేయించుకోవాలని లోకేశ్వరం కంటివెలుగు ప్రత్యేక వైద్యాధికారి సందీప్ అన్నారు. శుక్రవారం మండలంలో ని ధర్మోర కంటివెలుగు వైద్య శిబిరాన్ని వైస్ఎంపీపీ మామిడి నారాయణ్‌రెడ్డి ప్రారంభించారు. పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశారు. సర్పంచ్ మంద శారద, మంద భాస్కర్, అనిల్‌పటేల్, సాహేందర్, ఆజోబపటేల్, సాయాగౌడ్ ఉన్నారు.

నిర్మల్‌రూరల్: మండలంలోని ముజ్గి గ్రామంలో ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో సాయిరాం, సర్పంచ్ రాజమణి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం

- ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి


భూమిపూజ వద్ద ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, నాయకులు

భైంసారూరల్: మండలంలోని సిరాల ప్రాజెక్టు అక్విడేక్ట్ పనులు పూర్తి చేసి.. రైతులకు ఇబ్బందుల్లేకుండా చూస్తామని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అక్విడేక్ట్ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. భారీవర్షాలతో ప్రధాన కాలువ వాగుపై ఉన్న అక్విడేక్ట్ కూలిపోయింది. రూ.36 లక్షలతో కొత్త అక్విడేక్ట్ నిర్మాణం కోసం ప్రభుత్వం టెండర్లు పిలిచింది. నీటిపారుదలశాఖ అధికారుల సమక్షంలో పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు.

రోడ్డు నిర్మించాలని వినతి...

ఇలేగాం–సిరాల గ్రామాల మధ్య రోడ్డు నిర్మించి వాగుపై వంతెన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని ఆ రెండు గ్రామాల ప్రజలు కోరారు. తమ భూములు సిరాలలోనే ఉన్నాయని.. ఏటా వర్షాకాలంలో తాము పడే ఇబ్బందులను వివరించారు. రోడ్డు నిర్మిస్తే ఇబ్బదులు తీరుతాయన్నారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో చర్చించి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముత్యం, సదాశివ్, సుభాశ్, రైతులు తదితరులు ఉన్నారు.

ప్రొసీడింగ్ అందజేత

కుంటాల: మండలంలోని లింబా(కే) ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన రూ.3 లక్షల ప్రొసీడింగ్ కాపీని శుక్రవారం తన నివాసంలో ఎమ్మెల్యే విఠల్ రెడ్డి గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ అశోక్‌రెడ్డి, సర్పంచ్ ఆనందరావు పటేల్, ఎంపీటీసీ గిరీశ్‌కుమార్, ఉపసర్పంచ్ ముత్యంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ గోనె గజ్జారాం, సభ్యులు రాందాస్, భూమన్న, గజ్జారాం తదితరులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి


ముథోల్‌లో మాట్లాడుతున్న సీడీపీవో శ్రీమతి

కుంటాల: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి విశారద పేర్కొన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని కుంటాల ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం నర్సయ్య, ఉపాధ్యాయురాలు లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు స్వరూపరాణి, రాణి, గుణసుందరి పాల్గొన్నారు.

ముథోల్: మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో శుక్రవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. సీడీపీవో శ్రీమతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈనెల ఎనిమిదో తేదీ వరకు కిశోర బాలికలకు, మహిళలకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళల హక్కులు, బాల్యవివాహాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.